

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 30 జులై 2025 పేజీలు 8


## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

- పేట, మక్తల్ నాకు రెండు కళ్ళు
- రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, ఊర్లు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి దోహదం అవుతాయన్నారు. ఒక పెద్ద కుటుంబంలో ఎప్పటికైనా అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకున్నట్లే ఉమ్మడి మక్తల్ నియోజకవర్గంలో ఉన్న మక్తల్, నారాయణ పేట 2009లో విడిపోయి రెండు నియోజకవర్గా లుగా ఏర్పాటు అయ్యాయని, అయినా మక్తల్, నారాయణపేట వేరు కాదని, నారాయణపేట, మక్తల్ తనకు రెండు కళ్ళు అని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి మంత్రి హెూదాలో తొలిసారిగా వచ్చిన ఆయన పోలేపల్లి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కొత్తరేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డితో కలిసి నారాయణ పేట మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కొత్తరేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుం దన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొన్నేళ్ళ కల అని, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఉండాలని, అందులో రేషన్ కార్డులు అనేవి చాలా చిన్నదని, రేషన్ కార్డులు లేక, కొత్త పేర్లు నమోదు కాక నిరుపేదలు సతమతమైనా పదేళ్ళలో గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కానీ మీరు ఓట్లు వేసి గెలిపించిన, మీరు ఎనుకున్న ఈ ప్రజాప్రభుత్వంలో కొత్తరేషన్‌కార్డులు అర్హులందరికీ

మిగతా 2లో

## శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీడీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీడీ జానకి హెచ్చరించారు. మంగళవారము మహబూబ్నగర్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి శబ్ద కాలుష్యాన్ని కలిగించే 155 వాహనాలను గుర్తించి, తొలగించిన సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు సైలెన్సర్లు మార్పు చేసి ప్రజలకు అసౌకర్యం కల్పించే

మిగతా 2లో






## నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మారుస్తా

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గారు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పీఎం శ్రీ పథకం లో ఉత్తమ పాఠశాలల ఎన్నిక కాబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆధ్యాపకుల పాత్ర కృషి ఎంతో ఉంటుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తనకు ఘన స్వాగతం పలికే సందర్భం చూస్తే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని వారిని అభినందించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని కోరారు పాఠశాలల బలోపేతంతో పాటు ఆధ్యాపకుల కొరత ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ బాబు గారు,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ గారు తోపాటు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.




## శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీడీ జానకి

(మొదటిపేజీ తరువాయి)

వారిపై జరిమానాలు విధించడంతోపాటు, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు శాఖ ప్రజల శ్రేయస్సు పనిచేస్తుందని, శబ్దకాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టులోకి వరద ప్రవాహం

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి అతి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఎగువ మహారాష్ట్ర రాష్ట్రం లో భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ పరివాహక నదులకు భారీగా వరద ఆల్మట్టి డ్యామ్ దిగువ లక్ష 40 వేల క్యూసెక్కుల వరద దిగువ నారాయణ పూర్ డ్యామ్ కు, అక్కడి నుండి జూరాలకు భారీ వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,817 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 12 గేట్లు ఎత్తి 1,19,064 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలంప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కోసం 27,395 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 45 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1030 కుడి కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,49,699 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాయ న్నారు. నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి డాక్టరై , తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నిక అయిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి, తాను ముందు నుంచి ప్రజా జీవితంలోనే ఉన్నామని, ఈ రోజు తాను, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఇక్కడ మాట్లాడటానికి కారణం ప్రజలే అన్నారు. రూ.200 కోట్లతో నారాయణపేట కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఎంసీ హెచ్ వచ్చాయని, రాష్ట్రంలోనే మహిళలకు ఇచ్చిన మొదటి పెట్రోల్ పంపు నారాయణపేట లోనే ఉందన్నారు. 18 నెలలో ఈ నియోజకవర్గానికి ఎన్నో సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయన్నారు. 160 కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పం తీసుకున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుంట తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించేందుకు తల్లులు తాపత్రయ పడతారన్నారు. తాను మంత్రి అయ్యాక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఫోన్ చేసి అభివృద్ధి పనులు అడిగిందని, తాను మాత్రం తన ఛాంబర్ లో తన పక్కనే కుర్చీ వేసుకుని కూర్చోమని చెప్పానని, తాతా నర్సిరెడ్డి పేరు నిలబెట్టాలని ఆయన ఎమ్మెల్యే కు సూచించారు. తాను తిరిగిన ఊరు ఇదని,ఇక్కడి గొడుగు గేరిలోని అమ్మమ్మ పోషల్ శివమ్మ ఇంట్లో ఉన్నానని, మక్తల్ లో సినిమా టాకీస్ లేని సమయంలో సైకిల్ పై నారాయణ పేటకు వచ్చి ఇక్కడి బాలాజీ టాకీస్ లో సినిమా చూశానని ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి తన చిన్ననాటి, కళాశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నారాయణపేట కు న్యాయం చేయడం తన ధర్మం అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రతి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని, కొత్త కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అర్హులైన వారు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. సీఎం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , బిల్లుల చెల్లింపు వేగంగా కొనసాగుతోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి తన నాన్న చిట్టెం వెంకటేశ్వర రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి తో మంచి సత్సంబంధాలు ఉండేవని తెలిపారు. ఈ రోజు మంత్రి పదవిలో బాబాయ్ శ్రీహరిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. తన శాఖల్లో ఏం అవసరం ఉన్నా , ఏం అడిగినా నారాయణపేటకు ఇవ్వాలని ఆమె కోరారు. నిరుపేదల ఎన్నో ఏళ్ల రేషన్ కార్డులు కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని, కొత్త కార్డుల అందుకున్న వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో తిరిగే సమయంలో చాలా మంది రేషన్ కార్డులు, ఇండ్ల గురించే అడిగారని, ఈ ప్రభుత్వంలో ఆ రెండింటితో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన 3500 ఇండ్లలో ఒక్క నారాయణ పేట కే 900 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వచ్చిన వాటి గురించి ఎవ్వరూ చెప్పరని,రాని వాటి గురించే చెప్తారన్నారు. తాను సేవకురాలిగా పని చేసి వచ్చే మూడేళ్ల లో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతు కుమార్,సివిల్ సప్లై అధికారి బాలరాజు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు శివలింగం, ధ్వజస్తంభం, గణపతి సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం



**కేటిదొడ్డి మేజర్న్యూస్:** మండల పరిధిలో ని పాతపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నేడు ధ్వజస్తంభం, శివలింగం, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తా రు. ప్రతిష్ట కార్యక్రమం రెండు రోజులకు ముందే దేవాలయంలో గణపతి పూజ, గోపూజ, దీక్ష వస్త్రధారణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. రేపు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో నూతన ధ్వజస్తంభం వేడుకలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు.

## అచ్చంపేటలో కార్డెన్ సర్చ్ : బారి ఎత్తున పట్టుబడ్డ వాహనాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యం లో ఇద్దరు సి ఐల 80 మంది పోలీస్ సిబ్బందితో మంగళవారం తెల్లవారుజాము నుండి గడపగడప తిరుగుతూ ఇంట్లో ఉన్న వారి ఆధార్ కార్డులను చెక్ చేస్తూ, ఇంటి ముందు ఉన్న వాహనాలను చెక్ చేస్తూ అవగాహన కోసం అందర్నీ పిలిపించి డీఎస్పీ శ్రీనివాసులు అవగాహన కల్పించారు.కార్డెన్ సర్చ్ లో ఒక కారు,ఒక ఆటో సరైన పత్రాలు లేని 50 టూ వీలర్స్ వాహనాలు గుర్తించి పోలీసులు. కార్డెన్ సెర్చ్ పేరు కమ్యూనిటీ ప్రోగ్రాంగా మీరు మీకు అవగాహన కల్పించడం కోసం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి రూమ్స్ కిరాయికి తీసుకోవడం, లేదా తక్కువ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా అవి నేరాలకు పాల్పడినవి కావచ్చు అలాంటి బండ్లు కొన్నచో ఇబ్బందులు పడుతారు. కాబట్టి ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పకుండా ఉండాలి. కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిఎస్పి చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాలకు, పిల్లలకు చెడు అలవాట్లకు దూరంగా ఉంచే విధంగా ప్రయత్నించాలని పిల్లలు సక్రమంగా స్కూళ్లకు కాలేజీలకు వెళు తున్నారా లేదా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. సరైన పత్రాలు చూయించి బండ్లు తీసుకెళ్లాలని లేని పత్రాలు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఎంక్వయిరీ చేయాలని పోలీసులకు ఆదేశించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్డెన్ సర్చ్ లో పాల్గొన్న పోలీసుల సిబ్బంది.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### - హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రత్న సింహారెడ్డి



**ధరూర్ మేజర్న్యూస్:** గట్టు మండల పరిధిలోని ఇందువాసి, బోయగ్ల గుడ్డెం ,చాగదోన, మరియు అరగిద్ద, ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఫౌండర్ రత్నాసింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈస్టడీ మెటీరియల్ను అందిస్తున్నామన్నారు తద్వారా పేదవారికి సహాయం చేసినట్లు ఉంటుందని అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని భావిస్తూ ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు మేము ఇచ్చే ఈ యొక్క స్టడీ మెటీరియల్ ఉపయోగినోచుకోని విద్యార్థులు మంచిగా చదివి మంచి ఉత్తీర్ణత తీసుకురావాలని కోరారు. మాజీఎంపీపీ విజయ్కుమార్ మాట్లాడుతూ ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు విద్యాదానం చేయాలనే ఈ యొక్క మంచి సంకల్పాన్ని పూనుకొని స్టడీ మెటీరియల్ను పంపిణీ చేస్తున్నందుకుగాను హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ ట్రస్ట్ ఫౌండర్ కి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యొక్క మెటీరియల్ ను మునుముందు కూడా గట్టు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లకు ఇదేవిధంగా అందరికి అందే విధంగా ఇవ్వాలని కోరారు విద్యార్థులు అందరూ కూడా ఈ యొక్క మెటీరియల్ను ఉపయోగించుకొని గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఇంకా మెరుగైన ఫలితాలు తీసుకురావాలని కోరారు ప్రతి ఒక్కరు కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలని రోజువారీగా చదువుతూ ఈ యొక్క మెటీరియల్ చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు ఇలా సాధించడం ద్వారా ఈ తల్లిదండ్రులకు గురువులకు మీ యొక్క పాఠశాలకు గ్రామానికి జిల్లాకు మంచి పేరు వస్తుందని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. నర్సింలు,శ్రీధర్ రెడ్డి శ్రీకాంత్ గ్రామ నాయకులు నర్సింలు, జయరామ్ గౌడ్,బడే సాబ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకదంబం ఆడియో పాట ఆవిష్కరణ



**ధన్వాడ మేజర్న్యూస్:** ఎఫ్ఎల్ఎన్ మరియు వై ఓసి కార్యక్రమాల అమలు తీరు గురించి కర్ని జిహెచ్ఎం బాదేపల్లి వెంకటయ్య గౌడ్ రచిం చిన విద్యా కదంబం పాటను ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నరసింహ చారి ఈపాటకి సంగీతం సమకూర్చడం జరిగింది. నారాయణపేట జిల్లా కలెక్టరేట్లో సిక్తా పట్నాయక్ కలెక్టర్ చేతుల మీదుగా ఆడియో పాటను ఆవిష్కరించడం జరిగింది. నారాయణపేట జిల్లా విద్యాధికారి యం గోవిందరాజు ఏఎంఓ విద్యాసాగర్ ఎస్ఓ నాగార్జున రెడ్డి, సీఎంవో రాజేంద్రకుమార్ సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, యండియం ఇంచార్జి యాదయ్య శెట్టి,మరియు ఎఫ్ ఎల్ ఎన్, వై ఓ సి ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పరిసరాలను, వంటగదిని, స్టోర్ రూమ్నులో పరిశీలించారు. విద్యార్థులకు ఏ విధంగా భోజనం అందిస్తున్నారని ఆరా తీశారు, నాణ్యమైన మంచి పౌష్టికాహారం కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగదిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని తహసిల్దార్ ఆదేశించారు, ఆయన వెంట ప్రిన్సిపల్, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్తో ఎద్దు మృతి



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దండు కర్రెప్ప అనే రైతు కు చెందిన మెతకోసం వెళ్ళి పొలంలో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు తగిలి ఎద్దు చనిపోయింది తన ఎద్దు చనిపోయిందని తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి బోరున 50 వేల గల ఉంటుందని రైతు విలపించాడు తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అధికారులను రైతు కర్రెప్ప కోరారు ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచె వేయించాలని ఆయన అన్నారు.

## 18 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - 2 కోట్ల 90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### - మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, యువజన సేవలు, క్రీడలు, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పర్యటన అనంతరం 18 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి ప్రారంభించడం జరిగింది. మండల పరిధిలోని పాతర్చేడ్ గ్రామంలో 28 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్లు నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా జక్కనపల్లి గ్రామం నుండి నర్వ వరకు రెండు కోట్ల 90 లక్షల నిధులతో నిర్మించనున్న మూడు కిలోమీటర్ల బీటు రోడ్డు పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పలు కార్యక్రమాల అనంతరం నర్వ మండల కేంద్రంలో మంత్రి డాక్టర్ వాటి శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలు ప్రశ్నిస్తే వారు గొంతు నొక్కి వేసి పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, హనుమంతు, సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తదితర మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన గుణాత్మక విద్యకు ఎల్లవేళలా కృషి
### - ప్రిన్సిపల్ భగవేణి నరసింహులు



**కోడేరు, మేజర్‌న్యూస్:** కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన గుణాత్మక విద్య కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి యూనిట్ టెస్ట్ నిర్వహణ కొరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భగవేణి నరసింహులు తెలిపారు. విద్యా సంవత్సరం మొదటి నుండే విద్యార్థులలో సమయపాలన, యూనిట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం వలన పరీక్షలు వ్రాసే సామర్థ్యాన్ని విద్యార్థులలో పెంచుటకు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నా మని తెలిపారు. టీజీపీఎస్సీ ద్వారా క్రొత్తగా అధ్యాపకులను నియామకము చేయటం వల్ల మెరుగైన గుణాత్మకమైన విద్యను అందించుటకు ప్రయత్నిస్తున్నామని ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు తెలిపారు. కళాశాలలో క్రీడలు ఇతర ఆక్టివిటీస్ నిర్వహించడం వల్ల ఈ సంవత్సరము విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రవేశాలకు అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీ య బాల స్వాస్థ్య కార్యక్రమం (%=దీూఖ%) లో భాగంగా డాక్టర్ మంగ, డాక్టర్ మహేశ్వర్, ఫార్మసిస్ట్ రాజు, ఏ.ఎన్.ఎం రేణమ్మలు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి పాలు, పండ్లు, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసం, చిరుధాన్యాలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆటలు ఆడాలని సూచించారు. ఆరోగ్యం ఉంటేనే చదువులో రాణిస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు. వైద్య సిబ్బందికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల చివర నూతన రేషన్ కార్డులా పంపిణి, తహసీల్దార్ లక్ష్మి దేవి



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలానికి నూతనంగా మంజూర యినా రేషన్ కార్డులను జులై 31 న పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ లక్ష్మి దేవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ తహసీల్దార్ మాట్లాడుతూ రేవల్లి మండలానికి సంభందించి 74 కొత్త రేషన్ కార్డులు, మరియు 654 కొత్తగా సభ్యులు చేరిన రేషన్ కార్డులు మంజూరు అయినవని, ఈ నెల 31న,గురువారం రోజు ఉమ్మడి మండలం గోపాలపేట కేంద్రంలోని పద్మావతి పంక్షన్ హాల్ లో కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే మేఘ రెడ్డి లబ్ధిదారులకు పంపిణి చేస్తారని తహసీల్దార్ లక్ష్మి దేవి తెలిపారు.

## ఆధునిక సాంకేతిక పద్ధతులతో నేరాల నియంత్రణ : ఎస్పీడీ జానకి




**పాలమూరు మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుకోవాలని ఎస్పీ డి.జానకి సూచించారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో జరిగిన నేరాల పరిస్థితి, పెండింగ్ కేసుల పరిణామాలు, విచారణలో ఉన్నకేసుల పురోగతి పై వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసిఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ.. కూలీలకు కనీస వేతనం 800 రూపాయలు ఇవ్వాలని, ఉపాధిలో రెండు పూటలా ఫోటో విధానం తొలగించాలని 800 కనీస కూలి 200 రోజులు పని కల్పించాలని భూమిలేని ప్రతివారికి, 12,000 ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమామహేశ్వర ప్రాజెక్టు ముంపు రైతులకు 2013 చట్టాన్ని అమలు చేయాలి. తీగలపల్లి భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి. నిరుపేదలకు భూములు పంచాలి లావుని కమిటీలను పునరుద్ధరించి సాగు చేస్తున్న పేదలకు భూపట్టాలి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజాతంత్ర బాధ్యులు వర్ధన్ పర్వతాలు, జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, సీనియర్ మెట్ల సంఘం జిల్లా కార్యదర్శి నందిపేట భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బెర్రర్స్ వర్ధన్ సైదులు, కోడేరు శివయ్య, జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, సైదులు, ఆలూరి రాములు, సత్యనారాయణ, అచ్చంపేట డివిజన్ ప్రజాతంత్ర బాధ్యులు దేశ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బీసీల పక్షపాతి

- మోడీ క్యాబినెట్ లో 27 మంది బీసీలే
- శాంతి కుమార్ వ్యవహారం పూర్తిగా పార్టీ అంతర్గత విషయం
- కష్టకాలంలో బీసీలకు అండగా నిలిచింది డీకే అరుణమ్మయే
- మీడియా సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్



**మహబూబ్ నగర్ అర్బన్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బీసీలకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని భాజపా సీనియర్ నాయకులు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు జిల్లా కేంద్రానికి తొలిసారిగా అధ్యక్ష హోదాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ పట్ల పార్టీ అధిష్టానం అవమానక రంగా వ్యవహరించారని ఇది బీసీలను అవమాన పరచడమే అంటూ పలు బీసీసంఘాల నాయకులు, ఓ సామాజిక వర్గం కూడా మీడియా సమావే శం ఏర్పాటు చేశారన్నారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సంఘాల నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి డీకే అరుణ, శాంత కుమార్ తదితరులు టికెట్ ఆశించగా అధిష్టానం డీకే అరుణకు టికెట్ కేటాయించడంతో శాంత కుమార్ వర్గీయులు కొంతమంది పార్టీకి రాజీనామా చేసి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిని పార్టీ బహిష్కరించిందని తెలిపారు. మొన్న జరిగిన కార్యకర్తల సమ్మేళనంలో పార్టీ నుండి సస్పెండ్ అయిన నేతలు శాంత కుమార్ ఫ్లెక్సీలు వేసి సభకు రావడంతో, ఆగ్రహించిన కొంతమంది శాంత కుమార్ వేదికపైనుండి వెళ్లిపోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారన్నారు. ప్రతిగా శాంతి కుమార్ కు మద్దతుగా మరి కొంతమంది నినాదాలు చేస్తూ వేదికపైకి దూసుకు వచ్చినట్లు తెలిపారు. శాంత కుమార్ తన వర్గీయులు పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారన్న ఆరోపణలకు వివరణ ఇవ్వడానికి తనకు మంచి వేదిక దొరికినప్పటికీ ఎందుకు మౌనం దాల్చారని మెట్టు కాడి ప్రశ్నించారు. శాంతి కుమార్ వ్యవహారం పూర్తిగా భారతీయ జనతా పార్టీ అంతర్గత విషయమని దీనికి కుల సంఘాలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. శాంత కుమార్ విషయంలో మీడియా సమావేశం నిర్వహించి భాజపా వైఖరిని ఎండగట్టిన మున్నూరు కాపు సోదరులు గతంలో మున్నూరు రవి లాంటి తెలంగాణ ఉద్యమకారున్ని మాజీ మంత్రి కేసుల పేరుతో చిత్రహింసలు పెట్టినప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని సూటిగా ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ రాహిత్య చర్యలకు ఎలాంటిస్థానం లేదన్నారు. కేంద్ర మంత్రివ ర్గంలో 27% శాఖలను బీసీలకు కేటాయించడంతోపాటు, బీసీనే ప్రధాని సీటులో కూర్చోబెట్టిన ఘనత భాజపాది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అ భ్యర్థిని కూడా బీసీని ప్రకటించిన విషయాన్ని సంఘా లు విస్మరించవద్దన్నారు. గతంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బీసీలపై అక్రమ కేసులు బనాయించి వారిని జైళ్లకు పంపినప్పుడు ఒక్క డీకే అరుణ మాత్రమే ధైర్యంగా బాధితుల పక్షాన నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి బీసీలకు అందాల్సిన ప్రతి పథకం తన పార్లమెంటు పరిధిలోని బీసీలకు 100% అందజేయాలనే సంకల్పంతో బ్యాంకర్లను సైతం ఒప్పించిన ఘనతకు డీకే అరుణదే అన్నారు. కుల సంఘాలు, బీసీ సంఘాలు మీడియా సమావేశాలు నిర్వహించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే శాంతి కుమార్ లాంటి సీనియర్ నాయకులకు నష్టం చేసిన వారవుతారని, కాబట్టి బీసీ, కుల సంఘాలు సంయమనం పాటించాలన్నారు. కార్యకర్తల సమ్మేళన సభలో జరిగిన సంఘటనను ఎవరు ఆహ్వానించరని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిష్టానం కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయన కోరారు.

## విద్యార్థినీలకు నాణ్యతమైన భోజనం అందించాలి



**చారకొండ, మేజర్‌న్యూస్:** కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలకు నాణ్యతమైన భోజనం అందించాలని తహసీల్దార్ అద్దంకి సునిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తహసీల్దార్ అద్దంకి సునీత ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న హద్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షకాలం కావడంతో పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థినీల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**PUBLIC NOTICE**

It is to inform the general public that under the instructions of our client Smt. Sayeeda Begum w/o Syed Qalender (Correct) and her husband name is wrongly appearing in Adhaar Card No:7691 2850 5874 and her Passport number bearing L3770570 due to typographical mistake the name of my client's husband is spelt as "Syed Qalander" In Adhaar Card at the same time spelt incorrect in passport as "Syed Qualander". As the both time due to typographical mistake the name of our client's husband is wrongly typed as such, Smt.Sayeeda Begum w/o Syed Qalender (Correct) is the correct one so the public notice issued to Spell my client's husband name in Good and correct manner.

Hence the notice

**SAYEEDA SAJEEDUNNISA**
**ADVOCATE**
**Mahabubnagar**
**Cell: 9848459269 98494 59269**

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : AT WANAPARTHY**
O.S. No.30 of 202

**BETWEEN :**
Smt. Vaddeman Vasantha W/o Ravi Kumar D/o Late: Allipuram Dasharatham age 40 years, Occ: Coolie, R/o 4-72, Village of Duppally, Madanapuram Mandal Wanaparthy Dist.

And

**PETITIONER**

**Whom so ever concern**

RESPONDENT

**To,**
గౌరవ శ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆత్మకూర్ వారి ఆదేశాలను సారం, సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా శ్రీమతి అల్లిపురం చంద్రకళ భర్త, అల్లిపురం దశరథం తేది: **18-08-2021** రోజున గ్రామం దుప్పల్లి, మదనపురం మండలంలో మరణించినది. వారి వారసులుగా వారి ఏకైక కూతురు యగు వడ్డేమాన్ వసంత గారు ఏకైక కూతురుగా వారసులుగా ప్రకటించమని కోర్లు వారి అనుమతి కొరకై గౌ॥ శ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆత్మకూర్ యందు దావా వేయడమైనది. వడ్డేమాన్ వసంత వారసులుగా ప్రకటించుటకు ఎవరికైకనాను అభ్యంతరం ఉన్నచో తేది: **06/08/2025,** ఉదయం : **10-30** గంటలకు హాజరు అయి తగు ఆధారాలతో కోర్టులో తెలుపగలరు.

ఇట్లు,

**K. Ramulu Yadav, B.A. LL.B.,**
**Advocate / Notary**
**H.No.19-119, Dandugadda Street,**
**Kotha Kota, Wanaparthy (Dist)**
**9490412871, 7981541656**

## ఘనంగా ఇంటర్నేషనల్ టైగర్స్ డే దినోత్సవం - అటవీ శాఖ అధికారుల ర్యాలీ




**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఇంటర్నేషనల్ టైగర్ డే సందర్భంగా మంగళవారం అచ్చం పేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నందు పనిచేస్తున్న అటవీశాఖ అధికారులు మంగళవారం వివిధరకాల కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా అమ్రాబాద్ మరియు అచ్చంపేట డివిజన్లో గల బేస్ క్యాంపులు, కార్యాలయాల వద్ద ప్లాంటేషన్ మరియు ప్లాస్టిక్ ప్రిస్కింగ్‌మరియు మన్ననూర్ నుంచి బ్రహ్మగిరివరకు, ఉమామహేశ్వరం చెక్ పోస్టు నుంచి ఉమామహేశ్వరం గుడి వరకు అలాగే మన్ననూర్ నందు నటాషా అధికారులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శ్రీ రోహిత్ గోపిడి (ఐఎఫ్ఎస్) ఫారెస్ట్ డివిజనల్ అధికారి రామ్ మోహన్ స్వాడ్, ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్స్ దేవరాజ్, గురుప్రసాద్, వీరేష్ ఇతర అటవీ శాఖ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని టైగర్ డే ను విజయవంతం చేశారు. అలాగే టైగర్ రిజర్వ్‌లో మంచి ప్రతిభను కనబరుస్తున్న కొంత మంది సిబ్బందిని గుర్తించి ఫీల్డ్ డైరెక్టర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ డాక్టర్.సునీల్ హిరేమత్ (ఐఎఫ్ఎస్) ద్వారా వారికి ప్రశంస పత్రాలు, అవార్డులను అందించారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా.అయిజ మండలం కిష్టాపురం, వెంకటాపురం, తనగల గ్రామాలకి సంబంధించిన గట్టు పై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిమ్మప్ప స్వామిఅమ్మ వార్ల. శ్రావణ మాసం పంచమికి ఒక్క రోజు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక పండగతో గట్టు నిండ భక్తుజనం. భక్తులు వివిధ దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత తిమ్మప్ప స్వామి అమ్మవార్ల శ్రావణమాసం కావడంతో అమ్మవారికి స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కోరికలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**కృష్ణ మేజర్‌న్యూస్:** నాగుల పంచమి వేడుకలను బుధవారం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని కున్సిలో గ్రామస్తులు, మహిళాలు భక్తి శ్రద్ధలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఆనంతరం దేవతామూర్తులపై పాలు పోసి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలిరావడంతో ఆలయ ఆవరణ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మహేష్, నల్లే నర్సప్ప, సురేష్ గౌడ,మాణిక్యప్ప మహాదేవ్, సిద్రం రాంచంద్ర, దేవేంద్రప్ప, వెంకటయ్య గౌడ్, జుట్లు నాగప్ప, బాబు ,సిద్ధూ, నల్లె బస్వరాజు, గోపాల్, ఈడ్డి సోము, అలీ సాబ్, ఆశప్ప, సత్యమ్మ, వెంకటమ్మ ,పర్వతమ్మ, నవనీత, మహిళలు, చిన్నారులు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా నాగుల చవితి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా నాగులపంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో మంగళవారం నాగులపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం శుక్ల పక్షం ఐదవ రోజు పంచమి సందర్భంగా ఉదయమే భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో గ్రామ శివారులోని పోచమ్మ గుడి వద్ద నాగదేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల పుట్టల్లో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. కొత్తగా పెళ్లి చేసుకున్న నవదంపతులు నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోశారు. కొందరు మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు చేపట్టారు. మాజీ సర్పంచ్ జయంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు నోచుకోని డబల్ బెడ్ రూములు రేషన్ కార్డు

## - ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సహకారం చేసిన ప్రజా ప్రభుత్వం
## - దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట మండల %ఐ% మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..గత బిఆర్?ఎస్? ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు, మహిళలకు ఉచిత ప్రయాణం,2 లక్షల పంట రుణమాఫీ, 500లకే గ్యాస్? సిలిండర్?, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు, ఈ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్‌ల ద్వారా తెల్లరేషన్ కార్డుఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యా యని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు విభిన్న పథకాలకు శ్రీకారం చుట్టి ముందుకెళ్తుంటే, మతిభ్రమించి అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతూ పశు వులా ప్రవర్తిస్తున్నాడని కేటీఆర్ తీరుపై మండిపడ్డారు. తదనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు చెక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచుపల్లి, కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి క్రీడాకారులకు పుట్టినిల్లు..

## - జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్
## - డివైఎస్ఓ సుధీర్ కుమార్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాస్థాయి జిల్లాస్థాయి అథ్లెట్స్ ను ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి కూడా క్రీడలకు పుట్టినిల్లు అని ఆనాటి నారాయణదాసు పిడి శిక్షణలో అనేకమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించి వనపర్తికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని ఈ గొప్పతనం నారాయణదాసు గారికి చెందుతుందని కొనియాడారు అదే పరంపర కొనసాగాలని క్రీడలకు సంబంధించిన ఎలాంటి అవసరాలు సౌకర్యాలను సమకూర్చడంలో మా సహాయ సహకారాలు ఉంటాయని వారన్నారు వెనకబడ్డ వనపర్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల దేహదారుడ్యాన్ని సాధించడంలో తల్లిదండ్రులు పిల్లలకు క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అప్పుడే వారు క్రీడల్లో రాణిస్తారని సూచించారు జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు ఆగస్టు మాసంలో 3,4 తేదీలలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ కొరకు వనపర్తి జిల్లా సెలక్షన్ను ఈరోజు స్థానిక డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియంలో జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సెలక్షన్ను నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ యొక్క సెలక్షన్ %ఖ/14 , ఖ/16, ఖ%/18 మెన్ అండ్ ఉమెన్ ఈ గ్రూప్ లలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్ నందు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300 మంది అథ్లెటిక్స్ పాలు ఇవ్వడం జరిగిందని ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారుడు పాల్గొనడం సంతోషదాయకమని క్రీడాకారులను వారి తల్లిదండ్రులను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అభినందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధీర్ కుమార్ రెడ్డి మోహన్లాల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ మరియు పీడీలు మంజుల రాధిక సునీత యువరాజు బసవరాజు మహేష్ శ్రావణ్ దామోదర్ స్వామి రాజశేఖర్ నరేష్ రాజప్ప నవీన్ తిరుపతి జబ్బార్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# టీబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి టీబ్ల్యూ జేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో మంగళవారం వనపర్తి పట్టణ టీబ్ల్యూ జేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ అధ్యక్షులుగా కడమంచి శేఖర్, ఉపాధ్యక్షులు గా చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా సిరిగిరి శివ, కార్యదర్శిగా ముజీబ్‌లను ఎన్నుకున్నారు. సంఘం గౌరవ సలహాదారులుగా బంకల రవి, ఎర్రమన్ను బాలరాజ్ లు నియమించారు. నూతన పట్టణ కమిటీ సభ్యులను టీబ్ల్యూ జేఎఫ్ జిల్లా నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు ఆంబటి స్వామి, రామకృష్ణారెడ్డి లు వనపర్తి పట్టణంలో టీబ్ల్యూ జేఎఫ్ ను బలమైన శక్తి గా ఎదిగించుటకు పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి అవగాహన కల్గించే వార్త కథనాలను రాయాలన్నారు.అదే విధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా పక్కదారి పడితే లోతైన ఆలోచనతో అధికారులను, నాయకులను ఆలోచింపజేసే వార్తలు రాసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టు ల ప్లాట్లు హెల్త్ కార్డ్ లు, ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ ల కోసం ప్రజాస్వామితంగా పని చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టు లకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. వనపర్తి జిల్లాలో14 మండలాల్లో టీబ్ల్యూ జేఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. త్వరలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటు కూడా జరుగుతుందని ఆయన వారు చెప్పారు. టిడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ నేడు జిల్లాలోని పెద్ద జర్నలిస్టుల సంఘంగా అవతరించ నుందని వారు వెల్లడించారు. అందరి కృషి, పట్టుదలతో సంఘాన్ని బలోపేతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు బంకల రవి శివన్న యాదవ్, ప్రచార కార్యదర్శి శాంతి సుజిత్, జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ సాగర్, టీబ్ల్యూ జేఎఫ్ నాయకులు వెంకన్న శెట్టి, చెన్నయ్య, పెబ్బేరు రవి, రవీంధ్ర నాయుడు, గుడిసే రాముడు చెన్నయ్య తదితర జర్నలిస్టు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శించిన చైర్మన్ ఫణీంద్ర



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్షర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఫణీంద్ర రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఆయా వార్డులను, భోజన వసతి పరిశీలించి, అందిస్తున్న వైద్య సేవలను, వసతులను తెలుసుకుని అనంతరం సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా.మాధవి,సంపత్ కుమార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్ కుమార్, మెడిసిన్ హెచ్ఓడి అమరావతి, ఈడి కౌటిల్య, డాక్టర్ పద్మ, శశికాంత్, భాస్కర్ నాయక్, ప్రేరణ, జరీనా, రాములు నాయక్, ఈ ఈ వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీలు

### - గద్వాల ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పాఠశాల బస్సులు ప్రమాదాలు గురి చేస్తుడంతో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ సర్కిల్ నందు జిల్లాలోని పై అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్ బస్సులపై ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్కటి తగ్గినా కేసులు నమోదుచేస్తామన్నారు.ప్రైవేట్ పాఠశాల చెందిన బస్సులో 40 సీటింగ్ కెపాసిటీ ఉంటే అందులో 50 మంది విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్తున్నారని అలా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగుతాయని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం చెక్కులు



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు మంగళవారం నారాయణపేట జిల్లా ఆర్డీవో రామచందర్ నాయక్ చేతుల మీదుగా పరిహారం చెక్కులు పంపిణీ చేశారు ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపొర్ల, ఎడివెల్లి రైతులకు ఎకరాకు రూ 14 లక్షలు చొప్పున పరిహారం అందజేశారు భూ నిర్వాసితులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎకరాకు రూపాయలు 14 లక్షల పరిహారం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఊట్కూర్ తహసిల్దార్ చింత రవి కుమార్ ఏవో అనిల్ కుమార్ ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో (ఏఐఎంఎల్) కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపల్ ఎస్. కవిత

**కోడేరు, మేజర్ న్యూస్:** కోడేరు మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఇంటర్ ఒకేషనల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ మిషన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. 10వతరగతి పాసైన బాలికలు కస్తూర్బాలో ప్రవేశాలు పొంది నాణ్యమైన కళాశాల విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్ ప్రవేశం పొందే విద్యార్థినులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ కోర్స్ లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9494885132 నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

# పశువైద్యం దైవాధీనం

- డిప్యూటేషన్ పై వెళ్లిన రెగ్యులర్ డాక్టర్ వినయ్
- 5 వైద్యశాలలకు ఒక్కరే డాక్టర్
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రికమండేతో వెళ్లిన రెగ్యులర్ డాక్టర్. వినయ్
- ప్రభుత్వ పశు వైద్యశాలలకు రెగ్యులర్ డాక్టర్ లేక మృత్యువాత పడుతున్న వైనం



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో నీ పశు వైద్యశాలలో కిందిస్థాయి సిబ్బంది నామమాత్రపు వైద్యం చేసి చేతులు దులుపుకుంటున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ నవీన్ కుమార్ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సిఫారసుతో సూర్యాపేటలో విధులు నిర్వహిస్తున్నారని ఇది ఎంతవరకు సభవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొత్తపల్లి వైద్యశాలకు ఇన్చార్జి డాక్టర్‌గా అనూష రావు కొనసాగుతున్నారు. ఆమెకు పెద్దకొత్తపల్లి పశువైద్యశాలతో పాటు, ఎత్తం,నర్సాయిపల్లి, కోడేరు సాతాపూర్ వైద్యశాలలకు ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. ఇన్ని వైద్యశాలలకు ఇన్చార్జిగా ఉండడంతో ఏఒక్క పశు వైద్యశాలలో విధులు నిర్వహించలేకపోతున్నారని, కేవలం మొక్కుబడిగా ఆయా కేంద్రాలకు వెళ్లి సంతకాలు చేసి వెళ్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. డాక్టర్లు వైద్యం చేయకపోవడంతో పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని 38 గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పశు వైద్యశాలకు వెళ్లి పశువులకు వైద్యం చేయించుకోవాలంటే సరైన మందులు లేక బయటకు రాస్తున్నారని వాపోతున్నారు. 5 పశువైద్యశాలలో కనీసం నట్టల మందులు లేవని అవి కూడా బయట నుంచి తెచ్చుకుంటున్నామని రైతులు, పశుపోషకులు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ముష్టి పెల్లిలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్య సిబ్బంది నిర్మల పదరా మండలానికి డిప్యూటీషన్ పై వెళ్ళారని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్టేషన్ల పర్వం కొనసాగుతున్నాడు ఏమిటని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డిప్యూటేషన్ పై వెళ్లిన డాక్టర్‌ను తిరిగి పెద్దపల్లికి రప్పించాలని మండల రైతులు కోరారు. మండలంలో 50వేల గొర్రెలు, మేకలు, 16000 పశువులు గేదెలు ఉన్నాయి. వెన్న చర్ల సాతాపూర్ కల్వకోలు ముష్టిపల్లి పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను, కాంపౌండర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రైతులు కోరుతున్నారు.



పెద్దకొత్తపల్లి పశువైద్యశాలకు మేము పశువులను తీసుకొని వైద్యం కోసం వస్తే ఇక్కడ డాక్టర్ ఉండడం లేదు. కిందిస్థాయి సిబ్బందితోనే పశువులకు వైద్యం చేస్తున్నారు. మందులు ప్రైవేటు మెడికల్ షాపులకు రాస్తున్నారు. ఎంతో దూరం నుండి ఇక్కడికి వస్తే సరైన వైద్యం అందడం లేదు.

**- రైతు శ్యామ్ శంకర్. గ్రామం వెన్న చర్ల**



గొర్రెలకు, మేకలకు నట్టల మందు కోసం వస్తే ఆసుపత్రిలో లేదని బయటకి చిట్టి రాస్తూ పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి వెంటనే వైద్యశాలలో మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఒకే ఒక గోపాలమిత్రతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే గోపాల మిత్రులను నియమించాలి.

**- రైతుచిన్న బాలయ్య, గ్రామం బాచారం.**

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి : జిల్లా కలెక్టర్





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు తెలిపారు. కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మిస్తున్నారు .ఇంటి నిర్మాణంకు ఎంతఖర్చు అవుతుందని అడిగారు.మేస్త్రీ కి ఎంత చెల్లిస్తున్నారు. అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్‌లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో ,మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే చేస్తున్నారా అని అడిగారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ అడిగారు. గత సంవత్సరం 39 మంది ఉన్నారని, ఈ సంవత్సరం 36 మంది ఉన్నారని పాఠశాల హెచ్.ఎం.తెలిపారు. గత సంవత్సరం కంటే ఎందుకు కంటే ఎందుకు తగ్గారు కారణాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై,బోధన పై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. రెండవ తరగతి విద్యార్థులను పఠనా సామర్థ్యాలు పరిశీలించారు. 5వ తరగతిలోకి వెళ్లి విద్యార్థులను బ్లాక్ బోర్డు పై ఇంగ్లీష్ పదాలు చదివించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని అన్నారు. 5 వ తరగతి లో వాటర్ లీకేజి ఉందని తెలుపగా వెంటనే రిపేర్ చేయించాలని పంచాయతీ రాజ్ ఏ ఈ కి తెలిపారు. తర్వాత ఆంగన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పిల్లల ఎంత మంది అన్నారు 20 మంది పిల్లలు, ఆరుగురు గర్భిణీలు ఉన్నారని తెలిపారు. పిల్లలకు గుడ్లు పెట్టారా అని అడిగారు. కంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర వెంట ఎంపీ ఓ అనిల్ కుమార్ కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలు మరింత పటిష్టం కావాలి - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం నారాయణపేట లోని శీలా గార్డెన్ లో ఏర్పాటుచేసిన మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకాల ప్రదర్శన నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 29 నుండి ఆగస్టు 2 వరకు నిర్వహించే మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల జిల్లా స్థాయి ప్రదర్శన ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఐదు రోజులపాటు జరిగే ఈ జిల్లా స్థాయి ప్రదర్శన ను ప్రతి ఒక్కరు తిలకించేందుకు పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాల న్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ప్రతి ఒక్కరికి తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. మహిళలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారి మొగులప్ప మాట్లాడుతూ కుటుంబాలతో కలిసి సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీఎం అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలి

**గోపాలపేట మేజర్‌న్యూస్:** బుద్దారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేందుకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆరోగ్యం ఒక ప్రకటనలో తెలిపారు ఎస్ఎస్సి మార్చ్ 20 25 లో సాధించిన మార్కుల ప్రకారం అడ్మిషన్ ఇవ్వబడునని విద్యార్థినిలు ఈనెల 31వ తేదీన 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పేరు నమోదు చేసుకోవాలని బాలికలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలు మండల పరిధిలోని చాకలిపల్లి ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్‌బి ఆర్ఎస్వి నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు ఫుడ్‌పాయిజన్‌లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంఘటన దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా ఉండేందుకు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని వడ్డిస్తున్నారు లేదో చూడడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి బాలరాజు ఎండి మతిన్ మన్యం నాయక్ ఎద్దుల సురేందర్ గాజుల శ్రీనివాసులు జహంగీర్ చంద్రశేఖర్ లాలు నాయక్ భాస్కర్ నాయక్ నలువోతు వెంకటేష్ రమేష్ మన్సూర్ మనీష్ శశి రెడ్డి నాగేశ్వర్ రెడ్డి తిరుపతయ్య గౌడ్ లక్ష్మీరెడ్డి రాజారాం రెడ్డి నాగరాజు గాదు ధర్మారెడ్డి గోపాల్ శేఖర్ రెడ్డి జైపాల్ రెడ్డి హనుమంతు యోసేపు తదితరులున్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి పూజలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణం లోని శ్రావణమాసం మొదటి వారం లో మహిళలు పెద్ద ఎత్తున నాగుల పంచమి పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణం లోని భవాని దేవాలయం , రామాలయం , కోట్ల హనుమాన్ దేవాలయం , వీర బ్రహ్మంగారి దేవాలయాలలో నాగుల పంచమి పూజలు చేశారు. ఇది శ్రావణమాసంలో చవితి , పంచమి రెండు రోజులు వస్తుంది. ఈ రోజులలో ప్రజలు నాగదేవతా విగ్రహాలకు మరియు నాగులపుట్టలో పాలు పోసి నాగదేవతలను పూజిస్తారు. నాగుల పంచమి రోజు పూజలు చేసిన వారికి సంతానం లేని వారికి సంతానం కలగడం , పెళ్లి కాని వారికి పెళ్లి జరగడం ఆరోగ్యంగా ఉండటం తో పాటు సర్ప దోషాలు, కాలసర్ప దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ పూజ ద్వారా సుఖశాంతులు కలుగుతాయని, వ్యాధి భయాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

## ఎంపీడీవో భాస్కర్‌కి వినతి పత్రం అందించిన రాజోలి గ్రామస్తులు



**ఐజ మేజర్ న్యూస్ :** రాజోలి కేంద్రమైన గ్రామంలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు గతంలో అసెంబ్లీ ఎన్నికలు ఎలాగా అయితే ఓటర్ జాబితా ఉందో అలాగనే స్థానిక ఎన్నికల్లో కూడా అదే జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే అలా కాని ఎడల 2009 నాడు పాత రాజోలి గ్రామంలో వరద వచ్చి ఇండ్లన్నీ కూలిపోవడం జరిగింది అప్పట్లో ఉన్న ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ కొత్త రాజోలి గ్రామాన్ని దాదాపు 70% వరకు ఇండ్ల నిర్మాణం పూర్తిగా చేపట్టడంతో నది ప్రహరిక ప్రాంతాలకు దగ్గర ఉన్న ఒకటి,రెండు మూడు,నాలుగు,ఐదు, వార్డు సంబంధించిన ప్రజలు అత్యధికంగా అనగా 80 శాతం కుటుంబాలు కొత్త రాజోలి గ్రామంలో నివసిస్తున్నారు కాబట్టి కొత్త ఓటరు జాబితా తయారు చేయాలనుకుంటే ఇక్కడ నుండి మొదలు పెట్టడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అలాగే 2009న కొత్త రాజోలి గ్రామంలో పునర్వాస కేంద్రంలో పాత ఊర్లో గతంలో ఎలాగైతే గ్రామంలో వార్డుల ప్రకారం అందరికీ స్థలాలు ఇండ్లు కేటాయించడం జరిగింది దాని ప్రకారం అయినా ఓటర్ కొత్తగా జాబితా తయారుచేసేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విధంగానైనా ఆలోచన చేయగలరని గ్రామ,మండల అధికారులకు కోరుతూ గ్రామస్తులంతా కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య , మండల ఎంపీఓ ఖాజా ,సంజీవరెడ్డి ,నిషాక్ శశి కుమార్ తెలుగు రంగన్న, తెలుగు రాముడులి,యువకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం, బాల నరసింహ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చెయ్యాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం, బాల నరసింహ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణం లోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ అవతరించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు ఒకటి, రెండవ తేదీలలో సిపిఐ జిల్లా తృతీయ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు మొదటగా సిపిఐ ఆధ్వర్యంలోనే ఉమ్మడి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం తో పాటు పాదయాత్ర చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన గుర్తు చేశారు. కే ఎల్ ఐ ప్రాజెక్టులో కల్వకుర్తి పేరు ఉంది కానీ సాగునీరు పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. రెండున్నర లక్షలకు మాత్రమే సాగునీరు అందించే అవకాశం ఉందని, నాలుగు లక్షల ఎకరాలకు సాగును అందిస్తామని రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే కాలువల విస్తీర్ణం పెంచి, కాల్వ కు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఉపకాల్వలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ అధికారం కోసం కాకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఎన్నో కేసులను ఎదుర్కొందని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని, మతాల ఆధారంగా పాలన కొనసాగిస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో విఫలమైందని రైతు భరోసా వెంటనే అందించాలని, రెండు లక్షల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తిలో పరిశ్రమల ఏర్పాటు కు అనుకూలమైన ప్రాంతమని ఇక్కడి వనరులను ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సిహెచ్ శ్రీనివాసులు, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి పరశురాములు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ, కల్వకుర్తి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ధారదాసు, కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు శంకరయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడండి

### - భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి




**అయిజ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ, నాయకులతో కలిసి మున్సిపాలిటీ కమిషనర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణంలోని ప్రభుత్వ భూమికి సంబంధించిన 936 సర్వే నెంబర్ లో పోలీస్ స్టేషన్ కు ఎదురుగా బుడగ జంగాల కాలనీలో "3 ఎకరాల ప్రభుత్వ భూమిని" అక్రమంగా ఒక వ్యక్తి కబ్జా చేసుకున్నాడని, వ్యవసాయం చేసుకోవడానికి గత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆ భూమిని ఇచ్చింది. ఆ భూమిలో సాగు చేయకపోవడంతో కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆ వ్యక్తి పేరున ఉన్న భూమిని రద్దు చేసింది. అయితే కబ్జాదారుడు కోర్టుకు వెళ్లి నాకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని అన్యాయంగా లాక్కున్నారు, తిరిగి ఇప్పించండి అని కోర్టును ఆశ్రయించాడు. "ఇదేమిటో పరిశీలించండి అని మాత్రమే కోర్టు కలెక్టర్ కార్యాలయానికి లేఖ పంపింది". ఏమి జరగకముందే కబ్జాదారుడు ఆ మూడెకరాల భూమిలో బోర్డు పెట్టి, ఇది నాకు కోర్టు ఇచ్చింది ఎవరైనా ఈ స్థలంలోకి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే ఆ వ్యక్తికి మూడు ఎకరాల భూమిని తిరిగి ఇచ్చారా లేదా అన్న విషయం తెలియదు. ఒకవేళ ఇచ్చి ఉంటే ఆ భూమిని సాగు చేసుకోవాలి కానీ కబ్జాదారుడు ఆ పొలంలో మట్టిని తోలి, ఎత్తుగా చేశాడు. దానివలన బుడగ జంగాల కాలనీ భారీ వర్షాలకు మునిగిపోయే అవకాశం ఉన్నది. కబ్జాదారుడు ఆ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది. అందుకనే ఆ మట్టిని తోలాడని, అధికారులు ఆబోద్దుని మరియు మట్టిని తొలగించవలసిందిగా కోరుచున్నాము. ఒకవేళ ఆ భూమిని ప్రభుత్వం సదరు వ్యక్తికి కేటాయించినట్లయితే, "మిగతా వారికి మరియు పత్రిక విలేకరులకు" కూడా భూమిని కేటాయించాలి. మీరు స్పందించకుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని, మీకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, బి.నాగరాజు, రాజశేఖర్, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్



**ధరూర్ మేజర్ న్యూస్** :మండల పరిధిలోని చిన్నచింతరేవుల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించి అలాగే పిల్లల్లో ఉన్న గ్రహణ శక్తిని తెలుసుకొని వారి యొక్క స్థాయిని బట్టి అనుకూలంగా బోధించాలని అలాగే ఏఐ ఆధారిత బోధన కూడా వారికి పరిచయం చేసి ఆ విషయంలో కూడా వారికి బోధన పద్ధతుల విషయంలో మరియు అంశాలలో పిల్లలను నిష్ణాతులుగా చేయాలని, మరియు పాఠశాలలో గల లైబ్రరీని విస్తృతంగా ఉపయోగించుకునేలా పిల్లలకు పరిచయం చేయాలని తమ పాఠశాలలో ఉన్న లైబ్రరీని మోడల్గా తీసుకొని అందరూ లైబ్రరీని ఏర్పాటు చేసుకుంటే మంచిదని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే లైబ్రరీలో వివిధ జాతీయ నాయకుల పుస్తకాలు మరియు పోటీ కాంపిటేటివ్ మరియు ఇప్పుడు వస్తున్న పరిస్థితిలో కనుగుణంగా పుస్తకాలు కలెక్ట్ చేసుకుని లైబ్రరీ లో ఉంచితే పిల్లలు చాలా చదివి జ్ఞానాన్ని సంపాదించుకుంటారు. ఇలా లైబ్రరీ లో పిల్లలు చదువుకునేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చేసి కృషి చేయాలని తెలిపారు. అలాగే లైబ్రరీ ఆవశ్యకత మరియు తదితర అంశాల గురించి కూలంకషంగా గౌరీ శంకర్ చెప్పడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయుడు కృత్యన్ పేపర్లు మోడల్గా ఫైల్లు నిర్వహించాలి. అలాగే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు పాఠశాలలను సందర్శన చేస్తున్నారు, కాబట్టి పాఠశాలలో అన్ని రికార్డులు అప్డేట్గా ఉంచుకోవాలని అలాగే బడి మానివేసిన పిల్లల ఇండ్లను ఉపాధ్యాయులు సందర్శించి వారికి సంబంధించిన రికార్డ్స్ ను అప్డేట్గా ఉంచుకోవాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలకు చేతిరాత బాగా నేర్పించాలని అలాగే వారికి చదువు మంచిగా వచ్చేటట్టు చూడాలని తెలపడం జరిగింది. ఎస్ఎంసి మాద్యులను నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ ఆర్ఎస్‌ను ప్రతిరోజు 100 శాతం అయ్యేవిధంగా చూడాలని ఈ సందర్భంగా తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, సరోజినీ, రాజేష్, పద్మమ్మ, దీపిక, పాల్గొన్నారు.

# ఈనెల 31వ తేదీన ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** ఊట్కూర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నుండి 2025-26 విద్యాసంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లను ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసి మొదటి సంవత్సరం గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జూలై 31, నిర్వహించబడతాయని ప్రిన్సిపల్ ఏ మంజుల మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మార్చి 2025లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని విద్యార్థులు తమ ఎస్ ఎస్ సి ఆన్‌లైన్ మార్కుల మెమో, ఒరిజినల్ టీ సి బోనఫైడ్, కులం, ఆదాయం మరియు ఆధార్ కార్డుతో పాటు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు అన్ని పత్రాల రెండు సెట్ల ఫోటో కాపీలతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కళాశాలకు హాజరు కావాలన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల /కళాశాల ఊట్కూర్. మక్తల్, నారాయణపేట క్రాస్ రోడ్ హెచ్‌డిఎఫ్సి బ్యాంక్ బిల్డింగ్ దగ్గర సంప్రదించగలరు.

## పెద్దకొత్తపల్లి గురుకుల కళాశాలలో ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు

**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపీసీలో మెలిగిపోయిన సీట్ల కోసం ఈ నెల 31న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ అక్కులు తెలిపారు. కౌన్సిలింగ్ హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ లో పాల్గొనాలని పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతుందని, కౌన్సిలింగ్లో పాల్గొనే విద్యార్థులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, అత్యంత పేదరికంలో ఉండి చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులతో ఉచితంగా విద్యను అందిస్తుందని, మండల ప్రజలు, విద్యార్థులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## అచ్చంపేట భ్రమరాంబ దేవలయంలో నాగుల చవితి ఉత్సవాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేటలోని భ్రమరాంబ దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా మంగళవారం ఉదయం పట్టణంలోని మహిళలు బారి ఎత్తున వచ్చి సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సుబ్రమణ్యం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భ్రమరాంబ అమ్మ వారిని దర్శించుకొని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగ దేవతల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్, ఆలయ ప్రధాన కార్యదర్శి కేతపల్లి వెంకటేష్, ఆలయ సభ్యులు బొప్పి అశోక్, భగీరనాథ్, బల్దూరి శ్రీనివాసులు, గోపతి వంశీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉదయ్ భాస్కర్ శర్మ అమ్మవారికి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## అచ్చంపేట పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం అచ్చంపేట పట్టణంలోని 14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ప్రతిష్టత్మకంగా చేపట్టుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం అచ్చంపేట పట్టణంలోని పలు కాలనీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు ఆకుల లావణ్య వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు కటకం రఘు, లాలూ, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - బీజేపీ మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ,రేషన్ కార్డులను మంజూరు చేయాలని బీజేపీ మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్ ఉన్నారు. ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డులు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చి ఎవ్వరికి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి సొంతిల్లు లేని నిరుపేదలందరికీ , చారకొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్ లో మరియు సిరుసనగండ్ల గుట్ట (అయోధ్య నగర్) వద్ద ఇండ్లను కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఇస్తే సహించేది లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరిగిన అర్హులైన బాధితులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి మండల నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఖబర్దార్ అగ్రకుల నాయకుల్లారా బీసీ విద్యార్థి సంఘం హెచ్చరిక

### - జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన, విలేకరుల సమావేశంలో జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షు డు దోమ వెంకటేష్ మాట్లాడుతూ ఇంతకుముందు బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సులో ఎంపీ డీకె, అరుణ, అనుచరులు బీసీ నాయకుడి పై చేసిన ఆరోపణలకు సవాల్ విసిరారు ఎన్నికలు ఉంటే బీసీ ముఖ్యమంత్రి అంటా రు. పదవులు రాగానే అదే బీజేపీలో బీసీనేతలపై ఆరోపణలు చెయ్యడం సరికాదన్నారు. బీసీలు గట్టిగా చప్పట్లు కొడితే గుండె ఆగుద్ది అగ్రకుల నేతల్లారా ఖబర్దదార్ ఖబర్దార్.. ఎన్నికల్లో గెలుపు ఓటములు ఒక వ్యక్తి నుండి కాదు ప్రజలు నరేంద్ర మోడీ ని చూసి ఓట్లు వేశారు. మిమ్మల్ని చూసి కాదు.. ఇంతకుల అహంకారం ఉంటే రానున్న ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతాం చెప్పుతోమన్నారు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, కాశి, రాజు, శ్రీను, హన్మంతు, పవన్, ఆంజనేయులు, అనిల్, నాగయ్య, చంద్రశేఖర్,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల పరిది లోని బుద్ధారం గ్రామాని కి చెందిన బొగ్గు చెన్నమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎస్ శ్రావణ్ కుమార్ పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు కొంకల వెంకటస్వామి చెట మోని అయ్యన్న మల్లయ్య కురుమయ్య బంగారి ఆంజనేయులు తదితరులున్నారు.

## ఆవాస్ యోజన ఇండ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వాలని తాసిల్దార్‌కు వినతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో లబ్ధిదారులు తాసిల్దార్ పాండు నాయక్ వినతిపత్రాన్ని అందజేశారు తెలంగాణ ప్రభుత్వం లబ్ధిదారులకు 15 ట్రిప్పుల ఇసుక ఉచితంగా ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఈ విషయంపై తాసిల్దార్ కు ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కదిరి మధు మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి అశోక్ రెడ్డి మహేష్ నాగరాజు కృష్ణ తదితరులున్నారు.

## ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయండి

### - డిఈఓకు మాజీ సర్పంచుల వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లోని బైరంకొండ గ్రామ పాఠశాలలో ఉపాధ్యా యులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని మాజీ సర్పంచులు జిల్లా విద్యాధికారికి విజ్ఞప్తి చేశా రు.మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి మాజీ సర్పంచులు సాయిబన్న, రామకృష్ణ శివప్ప గ్రామ యువకులు ప్రహ్లాద్, ఆనంద, నరేష్, సాయిలు, లక్ష్మప్ప తదితర నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలోనీ పాఠశాలలో సుమారుగా 265 మంది విద్యార్థులు ఉన్నారని 8వ తరగతి వరకు ఉన్న పాఠ శాలలో కేవలం 6 మంది మాత్రమే ఉపాద్యాయులు ఉండడం శోచనీయమని అన్నారు .దాంతో విద్యార్థుల కు చదువులు సాగక అవస్థ లు పడుతున్నారని అన్నా రు.చదువు చెప్పేవారు లేక విద్యార్థులు వేరే స్కూల్ కి టి సి తీసుకొని వెళుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే సరిపడా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మండలం లోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉన్నది అన్నారు.వెంటనే ఉపాధ్య యులను నియమించాలని జిల్లా అధికారులను కోరా రు.ఈ విషయం మండల విద్యా అధికారులకు ఇతర నాయకులు ఎన్నిసార్లు చెప్పి న ఎలాంటి ఫలితం లేకపోవ డంతో డి ఈ ఓ ఆఫీసర్లకు చెప్పడం జరిగిందన్నారు. ఇంతటితో ఉపాధ్యాలను నియమించ కుంటే డి ఈ ఓ ఆఫీసు ముందు ధర్నా విద్యార్థులు,తల్లిదండ్రులలో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధిహామీ సిబ్బంది జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధిహామీ ఏపీఓతో పాటు కింది స్థాయి ఉద్యోగులకు గత 4 నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం తమ ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ కూడా పోసుకోవడానికి డబ్బులు కూడా లేని దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై మంగళవారం డిఆర్‌డిఒకు విన్నతి పత్రం అందజేశారు కార్యక్రమంలో ఉపాది హామీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ రాజనగరం ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు రాజనగరం సహకార సంఘం కార్యవర్గ సభ్యులు, ఫారెస్ట్ అధికారులు ఇచ్చిన 60 మొక్కలను పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో నాటారు. అదేవిధంగా వాటిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ పూనినారు. ఈ కార్యక్రమంలో సంఘ అద్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాల చంద్రయ్య, డైరెక్టర్స్ సుదర్శన్ రెడ్డి, సంజీవ్ సాగర్, శివ శంకర్ రెడ్డి, జయరాములు నాయక్, ఆంజనేయులు సత్యనారాయణ రెడ్డి, కురుమయ్య, రాములు మరియు సిబ్బంది మహేందర్ సీఈఓ, హేమలత, రాజు, రవి, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కు గుండె పోటు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కు ఆదివారం గుండె పోటు వచ్చినట్టు సమాచారం. అతన్ని కుటుంబ సభ్యులు హుటాహుటిన మహబూబ్ నగర్ లోని శ్యాముల్ ఆసుపత్రికి తరలించగా సోమవారం ఆపరేషన్ చేసినట్టు తెలిసింది. ప్రస్తుతం కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆరోగ్యం నిలకడగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఓ భూమి వివాదమై తీవ్రంగా వత్తిడికి గురవుతున్నారని... తీవ్ర వత్తిడి వల్లనే హార్ట్ స్ట్రోక్ వచ్చిందని కత్తెర కృష్ణయ్య యాదవ్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఎన్నికల నిర్వహణలో ముఖ్య అతిథులుగా కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు, సెక్రటరీ జనరల్ బీచుపల్లి, సోమ్లా నాయక్,మహేష్, రఘునాథ్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులుగా నారాయణ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీగా టీ.గంగాధర్ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అనసూయమ్మ, చంద్రకళ ఎన్నికకాగా మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలు, హక్కులపై రాజీలేని పోరాటం చేసే ఏకైక సంఘం మనదే అని భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో పని చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘ నియమ నిబంధనలతో పని చేయాలని సూచించారు. నమ్మకంతో తమను ఎన్నుకున్న వారందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పని చేస్తామని, పూలే అంబేద్కర్ ఆశయ సాధన, సిద్ధాంతాల్ని ఉద్యోగుల్లోకి తీసుకెళ్తమని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ డివిజన్, జడ్చర్ల డివిజన్ నాయకులు రామచందర్, రామకృష్ణ, వెంకట్ రాములు, చెన్నయ్య, లక్ష్మణ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
30 జులై 2025

## నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి వృత్తిని కాపాడుకోవాలి

**- నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లంపల్లి రవినాయి**



**చారకొండ: మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని (సెలూన్) ఎవరైనా చేసుకోవచ్చని ఇటీవల హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధకరమని, ఐక్యంగా ఉండి కుల వృత్తిని కాపాడుకునేందుకు అందరు కలిసికుట్టగా రావాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యకుడు బొల్లంపల్లి రవినాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయ ఆవరణంలో నాయి బ్రాహ్మణులు సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నామని అన్నారు. యాయి బ్రాహ్మణుల కుల వృత్తిని ఎవరైనా చేసుకుంటే కుటుంబ పోషణ భారంమై రోడ్డున పడుతామని అన్నారు. కుల వృత్తిని నాయి బ్రాహ్మణులు తప్ప మరేవరు చేయ కూదడదని అన్నారు. కార్యక్రమంలో సత్యనారయణ, ఆంజనేయులు, శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, శ్రీను, రాము, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీరా ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ధరూర్ మండల ఎస్సై కే.శ్రీహరి**



**ధరూర్ మేజర్‌న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వస్తున్న దృష్ట్యా నది పరివాహక ప్రజలకు మరియు రైతులకు పర్యాట కులకు ఆదేశాలు జారీ చేసిన ధరూర్ మండల ఎస్సై కే. శ్రీహరి తెలిపారు. జూరాల ప్రాజెక్టునుండీ 12 గేట్లను ఎత్తి 1,30,000 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తునందున నది తీరా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ధరూర్ మండల ఎస్సై శ్రీహరి తెలిపారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి భారీగా వరద ప్రవాహం వస్తునందున, జూరాల ప్రాజెక్టు నుండి 12 గేట్లను ఎత్తి 1,30,000 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతుందని, కృష్ణానదితీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టే వారు, పశువులు, గొర్రెల కాపరులు, రైతులు నదుల లోకి వెళ్లవద్దని ధరూర్ ఎస్సై శ్రీహరి తెలిపారు. కృష్ణా నదికి భారీగా వరద ప్రవాహం వస్తున్న ఎక్కువ ప్రవాహం దృష్ట్యా కృష్ణానది తీరా గ్రామాలలో తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండటం తో పాటు గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

## లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ



**పాలమూరు మేజర్ న్యూస్:** పాత పాలమూరులోని లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు టి రమేష్ ఆధ్వర్యంలో మంగళ వారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని, మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే "యేన్నం శ్రీనివాస్ రెడ్డి" ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశామన్నారు. కార్యక్రమంలో 11వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు సంగీత శంకర్, నాగరాజు, లక్ష్మణ్, నాగయ్య, వార్డ్ ఆఫీసర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఈ నెల 31స్పాట్ కౌన్సిలింగ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం %పీూజ ,దీశూజ%, గ్రూపులలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 31 వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి మాల తెలిపారు. ఎస్ఎస్‌సి మార్చి 2025 లో సాధించిన మార్కుల ప్రకారం అడ్మిషన్ ఇవ్వబడును. విద్యార్థులు ఈనెల 31వ తేదీన ఉదయం 9 గంటల నుండి 1:00 గంట వరకు మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు పేరు నమోదు చేసుకోగలరు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందగలరు తెలిపారు. చిరునామా : టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ రాయచూరు రోడ్.సబ్ స్టేషన్ ఎదురుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన.

# మహిళా సంక్షేమానికి కోసం పెద్దపీట సీఎం రేవంత్ రెడ్డి

## -నిరుపేద ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని మండల ఇందిరా మహిళ శక్తి మిషన్ - 2025 సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ,స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు.ఎమ్మెల్యేకి, జిల్లా కలెక్టర్ కి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అర్హులైన నిరుపేద ప్రజలకు రేషన్ కార్డులు లను ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.మహిళా సంఘాలకు సంబంధించిన రుణాల చెక్కులను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతానికి పట్టించుకున్న పాపాన పోలేదు.కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఈ మండలం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరిగింది ఈ ప్రాంత అభివృద్ధి కోసం నీటి ,సాగునీరు, రైతులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా విద్య వైద్య రంగ అభివృద్ధి కోసం కూడా కృషి చేయడం జరుగుతుంది ఇప్పుడిప్పుడే విద్యారంగం అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలి చదివించడం వల్ల మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుంది. రైతులకు రైతుబంధు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ 200 యూనిట్లు కరెంటు ఉచితం, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పంపిణీ ఇలాంటి అనేకమైన వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఒకదాని తర్వాత ఒకటి రూపొందించి నిరుపేదలైన ప్రజలకు అందించడం జరుగుతుంది తెలిపారు. మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి జరుగుతుంది.ప్రతి గ్రామాలలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి మహిళలను సంఘాల నుంచి వచ్చిన రుణాలతో మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది ప్రతి ఒక మహిళ మహిళా సంఘం లో సభ్యురాలు ఉండాలి దానివల్ల అనుకోకుండా మహిళ మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం లభిస్తుంది అదేవిధంగా ఆరోగ్య సమస్యలు వస్తే ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం లభిస్తుంది ఈ వర్తించాలంటే మహిళలు ఖచ్చితంగా సంఘంలో సభ్యురాలు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తూ మహిళలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేయడం జరిగింది. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు వడ్డీరేని రుణాల అందించి వాటి ద్వారా మహిళలు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని అదేవిధంగా మహిళలకు మూడు బస్సులను కూడా కొనుగోలు చేసి వాటి నుంచి వచ్చిన లాభంలో మహిళలకు అందించడం జరుగుతుంది అదేవిధంగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది త్వరలో పెట్రోల్ బంకులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి వీటిని ప్రతి ఒక్క మహిళ డబ్బులను సద్వినియోగం చేసుకొని సమయానికి బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను కట్టివేసి మహిళలు ఆర్థికంగా ఎదగాలి మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ మండలానికి అరులైన వారికి మంజూరు కావడం జరిగింది.కావున త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలి అని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, సత్యారెడ్డి, విక్రమ్ సింహా రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మండలం మాజీ సర్పంచ్ల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు యాకోబు, గోపాల్ రెడ్డి, నర్సింహులు, లక్ష్మన్న ,వీరేష్ నాయక్, నాయకులు అజయ్, తుమ్ కృష్ణారెడ్డి, వెంకటన్న, శేషం పల్లి నర్సింహులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి. - సీపీఎం నాయకుల డిమాండ్




గద్వాలటౌన్ మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ధరూర్, గద్వాల మండలాల బాధ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ పత్తి రైతులు చేసిన పోరాటాల ఫలితంగా,సీడ్ పత్తి ఆర్గనైజర్లు కలెక్టర్ గారి సమక్షంలో పంటను మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇప్పుడు కొందరు ఆర్గనైజర్లు రైతుల దగ్గర రెండు క్వింటాళ్ల కంటే ఎక్కువ కొనుగోలు చేయమని, తక్షణమే పంటను మొత్తం తీసేయాలని రైతులను బెదిరించడం సమంజసంకరం కాదన్నారు. పంటను మొత్తం కొనేంతవరకు రైతులకు అండగా సిపిఎం పోరాడుతుందని అన్నారు. రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యం బోనస్,జిల్లాలో 886835.20 క్వింటాళ్ల ధాన్యానికి సుమారుగా రూ. 44,34,17600 పైగా పెండింగ్ లో ఉన్నాయని,వాటిని రైతుల ఖాతాలో జమ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని, తక్షణమే రైతుల ఖాతాలో పెండింగ్లో ఉన్న బోనస్ ను జమ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు ఇతర రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి తెచ్చిన సిటీ స్కాన్,తదితర యంత్రాలకు స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడం వల్ల వృధాగా పడి ఉన్నాయని, దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వైద్యులు వేల రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్పెషలిస్టు వైద్యులను నియమించి సేవలు అందించాలని డిమాండ్ చేసారు.వర్షాకాలం ప్రారంభమైనందున అన్ని ప్రభుత్వాసుపత్రులలో ప్రజలకు అవసరమైన మందులు,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా కార్మికశాఖ అధికారుల అవినీతి, అక్రమాల వల్ల అర్హులైన నిర్మాణ రంగ కార్మికులకు అందవలసిన ప్రభుత్వ సహాయం అనర్హులకు చేరుతున్నదని విమర్శించారు.కోట్లాది రూపాయల కార్మికులకు అందవలసిన పరిహారాలను తప్పుదోవ పట్టిస్తున్న జిల్లా కార్మికశాఖ అధికారులపై సమగ్ర విచారణ చేసి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైందని, రహదారులకు మరమ్మతులు చేయించాలని, రహదారి సదుపాయం లేని గ్రామాలకు కొత్త రహదారులు వేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో ఆర్టీసీ బస్సులను కేటాయించకపోవడం వల్ల ఉన్న వాటిని కూడా సమయపాలనకు నడపకపోడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురరవుతున్నారని దీని వల్ల చదువును మధ్యలో నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల అవసరాల రిత్య ప్రతి గ్రామానికి బస్సులు అందుబాటులో విధంగా ఉండే విధంగా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా సిపిఎం శ్రేణులు స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి. నరసింహ, ఉప్పేర్ నరసింహ,మేకల నర్సింహులు, దేవదాసు, భాష, మౌలాళి,రెడ్డిపోగు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మండల కేంద్రానికి కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలి



**ఐజ మేజర్ న్యూస్ :** బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఐజ మండల కేంద్రానికి ఎస్సీ, బీసీ బాయ్స్ అండ్ గర్ల్స్ కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలి. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ని కలిసి బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ,ఐజ మండలం జనాభా పరంగా విస్తీర్ణం పరంగా చాలా పెద్ద మండలం. దాదాపు ఈ మండల కేంద్రానికి 70 గ్రామాల అనుబంధం ఉంది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 1000 మందికి పైగా విద్యార్థులు కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు.ఇక్కడ చాలా కాలం నుంచి కాలేజీ వసతులు గృహాలు లేకపోవడం వల్ల ఇటు మహిళలు అటు బాలురు విద్యా కూ దూరమవుతూ, చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎందుకంటే మారుమూల గ్రామాలకు బస్సులు రాలేకపోవడం వలన చాలామంది చదువును టెన్త్ క్లాస్ వరకు చదివి ఆపేస్తున్నారు. అదే వసతి గృహాలు ఉంటే ఇక్కడనే ఐజ మండల కేంద్రంలో ఉండి వారికి చదువుకోవడానికి చాలా సులభంగా ఉంటుంది అని అన్నారు.మధ్యతరగతి కుటుంబాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.మేము గతంలో కూడా కలెక్టర్ గారికి పదేపదే వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా స్పందన లేకపోవడం చాలా బాధాకరం. మేము గతంలో అడిగినప్పుడు ఈ అకాడమిక్ ఇయర్ నుంచి కాలేజీ వసతి గృహాలను ప్రవేశపెడతామని గతంలో కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. కానీ ఆచరణలో నోచుకోవడం లేదు. కాబట్టి తక్షణమే ఐజ మండల కేంద్రానికి కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లి లేని పక్షంలో భవిష్యత్తులో వసతి గృహాల కోసం రోడ్డెక్కి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, యువరాజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్



**మల్దకల్ మేజర్‌న్యూస్:** ఎరువులు పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ అన్నారు. శనివారం మల్దకల్ మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను, గోదాములను మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనాడీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా? ఇలాగే ఇతర ప్రొడక్టులను లింక్‌చేసి అమ్మిన చర్యలు తీసుకుంటామన్నారు. వానకాలం సీజన్‌కు సంబంధించిన రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. పత్తి పట్టాదారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకు అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేయాలని, స్టాక్ బోర్డు ఉంచాలనే ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని లేనిచో తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న బీట్ ఆఫీసర్ ఖాదర్ పాషా

### - ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అవార్డు అందజేత




**లింగాల, మేజర్ న్యూస్:** అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలోని లింగాల మండలంలో బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎండి ఖాదర్ పాషా విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకు జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రపంచ పులుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ జాతీయ అవార్డును ఖాదర్ పాషా ను ప్రదానం చేశారు. తన అత్యుత్తమ పని తీరుకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఖాదర్ పాషా వెల్లడించారు. ఖాదర్ పాషా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా లింగాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్, బీట్‌ఆఫీసరు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మంగళవారం నాడు నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళలు నాగులకు పాలు పోసి పూజలు చేశారు మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ఉన్న నాగుల విగ్రహానికి మహిళలుపాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలని సందర్శించినజిల్లా కలెక్టర్ అవసరాల సమీక్ష



**కోస్గి మేజర్ న్యూస్ (రూరల్):** పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు కళాశాలలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులు మరియు భవిష్యత్ అవసరాలను సమీక్షించారు బీటెక్ రెండవ సంవత్సరం విద్యార్థుల అవసరాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు అనంతరం కళాశాల తరగతి గదులు ప్రయోగశాలలను స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సంభాషించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు కళాశాల కోసం ఇటీవల కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని కూడా ఆమె సందర్శించారు. భవన నిర్మాణం ఆధునిక ల్యాబ్ ఏర్పాటుపై ఆమె పలు సూచనలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. శ్రీనివాసులు జిల్లా కలెక్టర్‌కు కళాశాలకి సంబంధించిన ప్రస్తుత వసతులు అధ్యాపక సిబ్బంది విద్యార్థుల సంఖ్య నూతనంగా అవసరమైన వసతులపై సమగ్ర నివేదికను అందజేశారు. కలెక్టర్ వెంబడి కోస్గి తహసీల్దార్ బక్కా శ్రీనివాసులు ఎంపీడీవో శ్రీధర్ మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కలెక్టర్ హామీ ఇచ్చారు.

# బిజెపి పార్టీ కులాలమీద రాజకీయాలు చేయదు

### - శాంత కుమార్ పై కార్యకర్తల అసంతృప్తి
### - కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కుల రంగులు పూసుకోవొద్దు
### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కుల రాజకీయాలు చేయదని ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడి ముందు కోశాధికారి శాంత కుమార్ పై కార్యకర్తలు తమ అసంతృప్తి మాత్రమే వ్యక్త పరిచారని ఇందులో బిసి బిడ్డకు అన్యాయం జరిగిందని బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపు ముసుగు వేసుకొని తమ పార్టీ విషయాల్లో వేలు పెట్టరాదని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తీవ్రంగా హెచ్చరించారు. మంగళ వారం జడ్చర్ల బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. బిజెపి పార్టీ క్రమ శిక్షణ కల్గిన పార్టీ అని ఇక్కడ పని చేసే కార్యకర్తలను మాత్రమే చూస్తారని వారి కులాలు చూసి ఎవరు మాట్లాడారని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ ఎన్నికలు జరిగి 14 నెలలు గడుస్తున్న ఇంత వరకు జిల్లాలో కనిపించలేదన్నారు. ఎన్నికల్లో ఆయన వెంట ఉండి పని చేసిన కార్యకర్తలు ఎంపీ డీకే అరుణ ను గెలిపించుకున్నారు. కానీ ఆయన పనుల వల్ల పార్టీకి వాళ్ళు దూరం అవుతున్నాం అనే బాధలో మాత్రమే వాళ్ళు శాంత కుమార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారని అన్నారు. జిల్లాలో ఎంపీగా డీకే అరుణ గెలిస్తే శాంత కుమార్ మాత్రం కరీం నగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపారు అని గుర్తు చేశారు. బిజెపి పార్టీలో జడ్చర్ల నియోజక వర్గంలో అన్ని మండలాల అధ్యక్షులుగా ఎస్సీ, బిసి, ఎస్టీలు ఉన్నారని గుర్తు చేశారు. ఇక్కడ పార్టీలో అందరూ సమానమే నని ఎవరు గొప్ప, ఎవరు తక్కువ కాదని అన్నారు. ఈ రోజు మున్నూరు కాపు అంటూ మాట్లాడుతున్న మడే మోని వెంకయ్య బి అర్ ఎస్ నాయకుడని, మున్నూరు కాపు సంఘం నాయకుడిని అని మాట్లాడే పెద్ది పెంటయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడని వీళ్ళు మా పార్టీ కి నీతులు చెప్పాల్సిన పనిలేదన్నారు. ఈ రోజు మాట్లాడుతున్న కుల సంఘాల నాయకులు ఉద్యమ కారుడు మున్నూరు రవి పై గతంలో కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన వారిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కుల సంఘాల నాయకులు ఎవరు కూడా బిజెపి పార్టీలో జరిగిన గొడవల పై సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాబోతుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా స్పోక్ పర్సన్ బలవర్ధన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, కిసాన్ మోర్చా నాయకుడు బాల కృష్ణ, నాయకులు తిరుపతి, బుక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 31న స్పాట్ కౌన్సిలింగ్

### - ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ మిగులు సీట్ల భర్తీ - ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**లింగాల మేజర్ న్యూస్:** ఇంటర్ మొదటి 2025-26 విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల కొరకు స్పాట్ కౌన్సిలింగ్ లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలలో పరిమిత ఖాళీలను భర్తీ చేయుటకు ఎంపీసీ, బైపిసి గ్రూపుల లో ఈనెల 31 రోజున లింగాల కళాశాల వద్ద నిర్వహించే స్పాట్ కౌన్సిలింగ్ ఎంపిక ప్రమాణాలు వెల్లడించారు. విద్యార్థి మార్చి-2025లో పదవ తరగతి, సీబీఎస్ఎస్సి, ఐసి ఎస్ఎస్సి నుండి (తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమం) ఒకేసారి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు.మార్కులు సమానంగా ఉన్న సందర్భంలో ఎంపీసీ గ్రూప్ గణితం, సైన్స్ సబ్జెక్టుల మార్కులు ఆధారంగా ఎంపిక చేయబడును. బైపీసీ గ్రూప్ సైన్స్, గణితం మార్కులు ఆధారంగా ఎంపిక చేయబడును.ఉమ్మడి జిల్లా పరిధిలోని విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కులం, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు మీ సేవ నుండి 2024 లో జారీ అయినవి తప్పనిసరిగా సమర్పించాలి. ఎస్.ఎస్. సి.మార్చ్ మెమో.420 మార్కులు ఆ పైన వచ్చిన వాళ్లు మాత్రమే అర్హులు (70% ఆ పైన)ఆదాయ పరిమితి పట్టణ ప్రాంతం వారకి రు.2 లక్షల లోపు గ్రామీణ ప్రాంతం వారికి 1లక్ష 50 వేల లోపు ఉండాలన్నారు.అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా మూడు జిరాక్స్ జిరాక్స్ సెట్లు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో తీసుకురావాలని సూచించారు. దరఖాస్తులను ఉదయం 9:00 నుండి 1:00 గంటల లోపు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని వెల్లడించారు.మధ్యాహ్నం 2:00 గంటలకు మెరిట్ లిస్ట్ మరియు సెలక్షన్ లిస్ట్ వెల్లడించనున్నట్లు తెలిపారు. మెరిట్ మరియు రిజర్వేషన్ ఆధారంగా కళాశాలలో సీట్ల ఖాళీల భర్తీ చేయబడుతుందని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.

# సర్కార్ బడిలో సీసీ కెమెరాల ఏర్పాటు



**కృష్ణ మేజర్ న్యూస్ :** చదువుల పండుగ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కాద్రు అశోక్ ఇచ్చిన హామీ మేరకు మంగళవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలల్లో 9 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి అనంతరం అతిథులు మండల విద్యాధికారి నిజాముద్దీన్, పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, గ్రామస్తుల,వారి కుటుంబ సభ్యులు, హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ కీ.శే.కాద్రు వెంకప్ప జ్ఞాపకార్థంగా తాను చదువుకున్న పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయని ఈ విధంగా సీసీ కెమెరాలను సహాయం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, ఉపాధ్యాయుల స్టాఫ్ , గ్రామస్తులు దాత కాద్రు అశోక్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే సర్కార్ పాఠశాలను దాతల సహకారంతో ప్రైవేటు బడులకు దీటుగా తయారు చేస్తు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. సుమారు 281 మంది విద్యార్థుల పర్యవేక్షణతో పాటు పాఠశాల భద్రత సులభతరం అన్నారు. కార్పొరేట్ హంగులతో సర్కార్ బడిని అభివృద్ధి పథంలో నడిపిస్తూన్న పాఠశాల బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, దాతల కృషిని వారు కొనియాడి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జయమ్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్,ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,ఆస్మా నిషాత్,పద్మావతమ్మ,వాలంటీర్ శిరీష, పాఠశాల సిబ్బంది యండి సోఫీ, శివమ్మ, పద్మమ్మ,నర్సమ్మ,చాంద్ బీ,సురేఖ పంచాయితీ కార్యదర్శి రాజు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,దండు రాఘవేంద్ర,గడుగు వెంకటేష్, రాఘవేంద్ర గౌడ్, వాకిటి భీమశంకర్, కాద్రు తమ్మప్ప, మజీద్,కాద్రు బుడ్డప్ప, బస్వరాజ్,బాల్ రాజ్ , విద్యార్థుల రాము, మారేప్ప,చంద్ర శేఖర్, రమేష్,తిప్పన్న, రామప్ప,హన్మంతు,బాల్ రాజ్,శేఖర్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ చేనేత కార్మికులకు థ్రిఫ్ట్ ఫండ్ అమలు చేయాలి

### - టీయుసిఐ జిల్లా నాయకులు నర్సింహ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడింది అందులో దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారనీ గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరఫున వంద మందికి ఇండ్లు జరిగిందన్నారు చేనేత పనిముట్లు ఇచ్చి ,ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారనీ వెంటనే ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని టీయుసి ఐజిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నేతన్న థ్రిఫ్ట్ ఫండ్ మర మొగ్గల కార్మికులకు నేతన్న పొదుపు పథకం జియో టాగింగ్ ఉన్న కార్మికులకు పథకం అమలు చేయకుండా నేతన్న పొదుపు పథకం చేనేతకు సంబంధంలేని కార్మికులకు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు అసలైన కార్మికులకు వెంటనే నేతన్న పొదుపు పథకం ని ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న మర మొగ్గల చేనేత కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు నారాయణపేట పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గాలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. గాంధీనగర్ కు చెందిన చేనేత కార్మికులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో తులసిదాస్, వెంకట్ రావు, నరేష్, నిఖిల్, జైపాల్, జగదీష్, అభిషేక్, చంద్రకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కానాయపల్లి ముంపు బాధితుల సమస్యలు త్వరలో పరిష్కరించి గ్రామ తరలింపు చేపడతాం

- నిర్వాసితులకు న్యాయం చేసిం శంకర సముద్రం కుడి కాలువ నుండి 12 గ్రామాలలో 8వేల ఎకరాలకు సాగు నీరు
- సకల సదుపాయాలతో విశాలంగా రూ.43.5 లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**కొత్తకోట రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, అన్ని సౌకర్యాలతో విశాలంగా కానాయపల్లి పునరావాస కేంద్రం మండల ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి పునరావాస కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేసారు. అదేవిధంగా పునరావాస కేంద్రంలో వడ్డెర కమిటీ హాలు, యాదవ కమిటి హాలు, హమాలి కమిటీ హాలు ఒక్కోటి రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవనాలకు శంఖుస్థాపన చేశారు. శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు కెనాల్ పనులు సైతం పూర్తి అయినప్పటికీ 10 సంవత్సరాల్లో కానాయపల్లి గ్రామ నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు, ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఇవ్వలేక పోయారని గత పాలకులను విమర్శించారు. తాను ఎన్నికల సందర్భంగా గెలిచాక నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు ముందుగా నేడు సకల సౌకర్యాలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామం నుండి పాఠశాల దూరం అయినందున కానయపల్లి గ్రామం తరలించే వరకు విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానాయపల్లి పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం జరుగుతుందని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే కానాయపల్లి నిర్వాసితులకు ప్లాట్లు ఇచ్చి వారికి రావాల్సిన నష్ట పరిహారం సైతం ఇప్పించి ప్రస్తుతం ఉన్న స్థలం నుండి గ్రామాన్ని పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతోందన్నారు. శంకర్ సముద్రం ప్రాజెక్టు నుండి కుడి కాలువ ద్వార 12 గ్రామాల్లోని 8 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ శిథిలావస్తలో ఉన్న కానాయపల్లి ప్రాథమిక పాఠశాలను పునరావాస కేంద్రంలో కొత్తగా నిర్మించిన భవనంలోకి ఈ రోజు మార్చడం జరిగిందని ఇందుకు సహకారం అందించిన దేవరకద్ర శాసన సభ్యులకు కృత్ఞతలు తెలియజేశారు. కానాయపల్లి పాఠశాలలో ఎ.ఐ కంప్యూటర్ విద్యను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంత మంచిగా, విశాలంగా ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఎక్కడా లేదని కొనియాడారు. పాఠశాలలో 129 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. శంకర్ సముద్రం నిర్వాసితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాఠశాల ఆవరణలో శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పి. ప్రశాంత్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కృష్ణా రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తారు

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సందర్శించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ పి.యం. పాఠశాలగా ఎంపికైన మల్దకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ,విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలపై ఆరా తీసి, ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులు గతం కంటే ఎక్కువగా కృషిచేసి మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరైనప్పుడే పాఠ్యాంశాల అవగాహన జరుగుతుందని పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల యొక్క అసంపూర్తిగా నిర్మాణమైన తరగతి గదులను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం అమలుతీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్,జిల్లా సెక్టోరియల్ అధికారి ఎస్తేర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు

### - కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాలువలను డిసిల్టేషన్ చేయించాలని, ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల లార్వా పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి సరఫరా, పైపు లైన్లు రిపేర్లు వెంటనే చేయించాలని ఆదేశించారు. ఎక్కడైనా విధి దీపాలు వెలగకపోతే వెంటనే మరమ్మత్తులు చేయించాలని అసిస్టెంట్ ఇంజనీర్ కు సూచించారు. పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారుల వివరాలు జియో టాకింగ్ చేయాలని వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామపంచాయతీ పరిధిలోని కాటన్ మిల్ వద్ద ఉన్న బంగారు మైసమ్మ బోనాల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, జిల్లెల్ల రాములు, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, దున్న భాస్కర్, జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, గ్రామ ప్రజలు, భక్తులు, ఉన్నారు.

## భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజం ‍న్యూస్ :** భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్, మహాత్మ గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రైల్వే డబుల్ లైన్ ప్రాజెక్ట్ ల కొరకు భూసేకరణ సేకరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని. ఎక్కడ ఎంత భూమి భూసేకరణ చేయాలి, ఎంత భూసేకరణ జరిగింది, అవార్డు పాస్, ఎంత కంపెన్సేషన్ మంజూరు అయ్యాయని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని పనులను, సర్వేలను వేగాంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఏ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, సర్వే లాండ్ రికార్డు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**SVS హాస్పిటల్, మహబూబ్‌నగర్**

ఉచిత వైద్య శిబిరం Free Health Camp

29-07-2025 (మంగళవారం) నుండి 01-08-2025 (శుక్రవారం) వరకు

అడ్మిట్ అయిన పేషెంట్లకు, సాధారణ రక్త / మూత్ర పరీక్షలు ఉచితంగా చేయబడును.

- సాధారణ కాన్పులు మరియు స్త్రీ సంబంధిత వ్యాధులు గర్భసంచి ఆపరేషన్, రొమ్ముపై గడ్డలు, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు మరియు శస్త్ర చికిత్సలు చేయబడును.
- విరిగిన ఎముకల శస్త్ర చికిత్సలకు ఉచిత వైద్య పరీక్షలతో ఆపరేషన్లు.
- చిన్నపిల్లల మెదడు, గుండె, నరాలు, కిడ్నీ, కంటి (Ophtal) ముక్కు, చెవి, గొంతు (ENT) మరియు ఎముకల రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
- ఆస్తమా, దగ్గు, దమ్ము, ఆయాసము, నిమోనియా, బీడి / సిగరెట్, పొగాకుతో కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల జబ్బులకు రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
- చెవి, ముక్కు, గొంతు రోగ సమస్యలకు పరీక్షలు మరియు చికిత్సలు. NPCBలో అర్హులకు ఉచిత కంటి ఆపరేషన్లు.
- ఫిట్స్, మూర్చరోగం, దీర్ఘకాలిక తల, నరాల బలహీనత, కల్లు, సారాతో కలిగే సమస్యలకు నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
- దీర్ఘకాలిక చర్మ సంబంధిత వ్యాధులకు నిర్ధారణ పరీక్షలతో వైద్యం.

**గమనిక :** అన్ని రకాల వైద్య మరియు శస్త్ర చికిత్సలకు మందులు పేషెంట్లే భరించవలెను.

వివరాలకు : 6303444232/7893888529 మొబైల్ పై సంప్రదించగలరు.

మెడికల్ సూపరింటెండెంట్.



**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,

నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757